# బీడు భూములను సాగులోకి తెచ్చినం

- కాళేశ్వరం ప్రాజెక్టుతో మండలాన్ని సస్యశ్యామలం చేసినం
- గెలిచిన తర్వాత సమస్యలన్నీ పరిష్కరిస్తాం
- కథలాపూర్ మండల ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



కథలాపూర్ మండలం సిరికొండలో యాదవ సంఘం నాయకులు బహూకరించిన గొర్రెపిల్లతో వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

కథలాపూర్, నవంబర్18: 'ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురై, సాగుకు నోచుకోని బీడు భూములను స్వరాష్ట్రంలో కేసీఆర్ సర్కారు హయాంలో సాగులోకి తెచ్చినం. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మండలాన్ని సస్యశ్యామలం చేసినం. కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ప్రాంతం అప్పుడెట్లుండె.. ఇప్పుడు ఎట్లయిందో.. ప్రజలు గమనించాలి'.. అని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. గడపగడపకూ గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డితో కలి సి కథలాపూర్ మండలంలోని పోసానిపేట, కథలాపూర్, సిరికొండ, పెగ్గెర్ల, ఊట్‌పల్లి, భూషణ్‌రావుపేట, చింతకుంట, రాజారాంతండాలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో తెలంగాణ ప్రాంతం ఎలా ఉండేది.. ప్రత్యేక రాష్ట్రంలో గడిచిన తొమ్మిదిన్నర ఏండ్లలో ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. వరద కాలువ ద్వారా కథలాపూర్ మండలంలో 365 రోజులు నీళ్లు నిల్వ ఉండేలా చేసి, ప్రతి ఎకరానికి సాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు కేవలం వ్యక్తుల మధ్య జరుగుతున్నవి కాదు.. తెలంగాణ భవిష్యత్ ఎట్లా ఉండాలో నిర్ణయించేవన్నారు. ఆలోచించి ఓటేసి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్న తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే.. గెలిచిన 9నెలల్లోపు సిరికొండ–తక్కళ్లపల్లి రోడ్డు నిర్మాణంతోపాటు అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో ప్రచారానికి వెళ్లిన చల్మెడకు స్థానిక మహిళలు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. గొల్లకురుమలు గొర్రె పిల్లను బహూకరించి అభిమానాన్ని చాటుకున్నారు. పోసానిపేటలో పలువురు యువతులతో చల్మెడ ఆప్యాయంగా మాట్లాడి, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను వివరించారు. కారు గుర్తు కు ఓటు వేసేలా గ్రామస్తులను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతి–గణేశ్, వైస్ఎంపీపీ కిరణ్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, ఏఎంసీ చైర్మన్ గుండారపు సౌజన్య–గంగాధర్, వైస్ చైర్మన్ సోమ దేవేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చుక్కా దేవరాజం, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ కేతిరెడ్డి మహిపాల్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు భూమారెడ్డి పాల్గొన్నారు.



సిరికొండలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ప్లకార్డులతో ర్యాలీలో పాల్గొన్న మహిళలు

# నిండుమనసుతో రామన్నను ఆశీర్వదించండి

- గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష
- కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలే
- వీర్నపల్లి, బాబాయిచెరువుతండా ఎన్నికల ప్రచారంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- మహిళల భారీ ర్యాలీ



వీర్నపల్లిలో మాట్లాడుతున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

వీర్నపల్లి, నవంబర్18: గులాబీ జెండా నీడలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, మరోసారి సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌ను నిండుమనసుతో ఆశీర్వదించాలని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు కమటం నాగరాజు ఆధ్వర్యంలో మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండూరి మాట్లాడుతూ, గులాబీ జెండానే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలు మళ్లీ వస్తాయని, బీజేపీ వస్తే కులాలు, మతాల మధ్య మంటలు చెలరేగుతాయన్నారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కేసీఆర్ పాలనలో పల్లెలు ప్రగతిపథంలో పయనిస్తున్నాయని చెప్పారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడంతో వారికే పాలన అవకాశం కల్పించారన్నారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. అనంతరం బాబాయిచెరువు తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు ముఖ్యకూడలిలో మహిళలతో కలిసి జడ్పీటీసీ గుగులోత్ కళావతి నృత్యం చేశారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, మహిళా విభాగం మండలాధ్యక్షురాలు గుగులోత్ కళ, సర్పంచ్ పాటి దినకర్, భూక్యా లక్ష్మి, ఉప సర్పంచ్ బోయిని రవి, ఏఎంసీ వైస్ చైర్మన్ భూక్యా తులసీరాం, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, నేతలు శ్రీరాంనాయక్, రాజేశ్, రాజ్‌కుమార్, రాజు, భగవంతం, లక్ష్మణ్, అంజయ్య, శేఖర్, పృథ్వీరాజ్, కరుణాకర్ పాల్గొన్నారు.



మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న జడ్పీటీసీ గుగులోత్ కళావతి

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమం

- అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి
- కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం
- మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
- కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి



గాలిపెల్లిలో మహిళలను ఆప్యాయంగా పలుకరిస్తున్న మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి

ఇల్లంతకుంట, నవంబర్ 18: 'బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం.. గత తొమ్మిదిన్నర ఏండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి.. కాంగ్రెస్‌ను నమ్మితే గోసపడుతాం.. అని మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. శనివారం ఆయన జవారిపేట, గాలిపెల్లి, ఆరెపల్లి, చింతలకుంట, సోమారంపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా, గ్రామస్తులు, మహిళలు, వృద్ధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని, చేసిన అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకే ఓటేయాలన్నారు. దొంగ మొక్కులు, సాధ్యంకాని హామీలు ఇస్తున్న కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, ఇక్కడికి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం అధికార దాహంతోనే మాయమాటలు, అమలుకాని హామీలు ఇస్తున్నదని ఆరోపించారు. 50ఏండ్లు అధికారంలో ఉండి చేయలేని అభివృద్ధిని, బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలోనే చేసి చూపించామన్నారు. మూడోసారి కూడా బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఏఎంసీ చైర్మన్ మామిడి సంజీవ్, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అన్నాడి అనంతరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ చింతపల్లి వేణురావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి, సర్పంచులు మల్లుగారి వాణి, చింతలపెల్లి తిరుపతిరెడ్డి, కాచం శ్రీనివాస్‌రెడ్డి, సిద్ధం శ్రీనివాస్, పీఏసీఎస్, ఏఎంపీ డైరెక్టర్లు, ఉప సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రెపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయితో కలిసి ర్యాలీలో పాల్గొన్న గ్రామస్తులు, నాయకులు

# నేతన్నల జీవితాల్లో వెలుగులు

- యారన్ సబ్సిడీ విడుదలపై హర్షం
- బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్, నవంబర్ 18: మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో నేతన్నల జీవితాల్లో వెలుగులు నిండుకున్నాయని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ పేర్కొన్నారు. నేత కార్మికులకు బతుకమ్మ చీరల యారన్ సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేయడాన్ని స్వాగతిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటానికి బీఆర్‌టీయూ నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, బీఆర్ఎస్ నేత అడ్డగట్ల మురళి మాట్లాడుతూ, స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం నేతన్నల సంక్షేమం కోసం వారి వ్యక్తిగత రుణాలను మాఫీ చేసిందని గుర్తు చేశారు. 2021 సంవత్సరానికి సంబంధించిన 10శాతం యారన్ సబ్సిడీ రూ.8.77కోట్లు దాదాపు 5,128మంది కార్మికుల ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. అమాత్యుడి చొరవతో కార్మికుల జీవన స్థితిగతుల్లో వచ్చిన మార్పులను గమనించాలన్నారు. నాడు ఉపాధి లేక వలస వెళ్లిన కార్మికులు.. నేడు సిరిసిల్లకు వచ్చి ఉపాధి పొందుతున్నారని స్పష్టం చేశారు. సిరిసిల్లను సిరులఖిల్లాగా మార్చిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. సిరిసిల్లలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు తమ ఓటుతోనే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో వెంగళ వెంకటేశం, మల్లేశం, శ్రీకాంత్, ప్రభాకర్, రవి, సామల రాజేశం పాల్గొన్నారు.



శాంతినగర్‌లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌టీయూ నేతలు